RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 6
సంపుటి : 4, సంచిక : 04 | డిసెంబర్ 04, 2025 | వెల : రూ.3-00



**పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ పత్రాల చోరీ కలకలం**
3లో..

# బాలికలపై లైంగిక దాడులు

- ☐ ఆందోళనకర స్థాయిలో పెరుగుదల
- ☐ సామాజిక భద్రతపై ప్రశ్నలు ఉత్పన్నం
- ☐ తాజాగా మిల్స్ కాలనీ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం..!

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

దేశంలో చిన్నారులపై లైంగిక దాడి ఘటనలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. పాఠశాలలు, వీధులు, ఇండ్లు, పరిచయ వర్గాలే పిల్లలకు ప్రమాదకర ప్రదేశాలుగా మారుతున్నాయి. ప్రతీ రోజూ దేశవ్యాప్తంగా వెలుగులోకి వస్తున్న లైంగిక దాడి కేసులు, సామాజిక భద్రతపై అసలు ప్రశ్నను లేవనెత్తుతున్నాయి. కుటుంబాలు పిల్లలను రక్షించేందుకు పోరాడుతుంటే, న్యాయం కోసం సంవత్సరాల తరబడి కోర్టుల్లో తిరగాల్సిన పరిస్థితి నెలకొంటోంది. చిన్నారులపై లైంగిక నేరాలు చేసే నిందితులలో అధిక శాతం పరిచయ వ్యక్తులే ఉండడం కుటుంబాలకు భయానక స్థితిని సృష్టిస్తోంది. చట్టపరమైన చర్యలు తీసుకున్నా, దర్యాప్తు, ట్రయల్ ప్రక్రియలు సుదీర్ఘంగా సాగడం, సాక్ష్యాలు లేని సందర్భాల్లో నిందితులు బయటపడటం, నిర్భయంగా తిరగడం, సమాజంలో అసురక్షిత వాతావరణాన్ని పెంచుతున్నాయి. దేశంలో గట్టి చట్టాలు పోక్సో, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, పెరిగినా శిక్షలు ఉన్నా, నేరాల సంఖ్య తగ్గడంలేదు. బాధితులపై ఒత్తిడి, కేసులను తగ్గించే ప్రయత్నాలు, సామాజిక అవహేళన, మహిళా, బాలల రక్షణ వ్యవస్థలో ఉన్న లోపాలు నేరస్తులకు లాభం కలిగిస్తున్నాయి. పోలీసులు, న్యాయవ్యవస్థ చర్య తీసుకున్నా, చట్టపరమైన శిక్షల అమలు వేగంగా జరగకపోవడం నిందితుల్లో భయం లేకపోవడానికి కారణంగా నిపుణులు చెబుతున్నారు.

**- మిల్స్ కాలనీ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం**

వరంగల్ మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ పరిధిలోని 41వ డివిజన్ ఉర్సు హరిజనవాడ ఎస్సీ కాలనీలో ఎనిమిదేళ్ల బాలికపై లైంగిక దాడి యత్నం కూడా అదే ధోరణిని ప్రతిబింబిస్తుంది. కిరాణా దుకాణంలో జరిగిన ఈ దాడి, పిల్లలు వాటిల్లే ప్రమాదాలు ఎంత దగ్గర్లో ఉన్నాయో చూపించింది. చిన్నారి తన ప్రాణాలు కాపాడుకుని బయటపడ్డా, నిందితుడు పరారీలో ఉండటం, దర్యాప్తు సాగుతుండటం, కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేస్తోంది. "చట్టం కఠినతరం కావాలి, అమలు వేగవంతం కావాలి" అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశవ్యాప్తంగా



బాలల దుష్ప్రయోగ కేసులపై స్పెషల్ కోర్టులు, వేగవంతమైన విచారణ, కఠిన శిక్షలు అమలు చేయకపోతే నేరాల సంఖ్య తగ్గదని నిపుణులు అంటున్నారు. బాధితులు న్యాయం కోసం కాదు, జీవనోపాధి కోసం పోరాడుతున్న సమయంలో, ప్రభుత్వాలు, సమాజం, కుటుంబాలు కలిసి బాధ్యత తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. పిల్లల భద్రత గురించి అవగాహన పెంచడం, పాఠశాలలు, సమాజం జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. చట్టాలు కఠినంగా ఉండడం సరిపోదు, అమలు కఠినంగా ఉండాలి. ప్రతి చిన్నారి భద్రత దేశ భద్రత అనే భావన చేరే వరకు ఈ యుద్ధం ఆగదని సామాజిక సంస్థలు చెబుతున్నాయి.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యం

- షాడో ఆర్ట్స్ వ్యవస్థాపకురాలు కుసుమ చందన
- లూయిస్ ఆదర్శ బ్లైండ్ పాఠశాలలో క్రియేటివ్ ఆర్ట్ వర్క్‌షాప్
- షాడో ఆర్ట్స్- కళారంభం ఆధ్వర్యంలో
- అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా




**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని షాడో ఆర్ట్స్- కళారంభం సంస్థ సంయుక్తంగా వరంగల్‌లోని లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ లో క్రియేటివ్ ఆర్ట్ వర్క్‌షాప్‌ను బుధవారం నిర్వహించింది. దృష్టి లోపం ఉన్న విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం, కళల ద్వారా వారి భావ వ్యక్తీకరణకు ప్రోత్సాహం ఇవ్వడం ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశ్యమని షాడో ఆర్ట్స్ వ్యవస్థాపకురాలు కుసుమ చందన అన్నారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన క్లే మోడలింగ్, టెక్చ్సర్ వర్క్స్ మరియు టచ్-బేస్డ్ ఆర్ట్ కార్యకలాపాలను నిర్వహించినట్లు తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షాడో ఆర్ట్స్- కళారంభం టీమ్ సభ్యులు పాల్గొన్నారు. పిల్లలు చూపిన ప్రతిభను ప్రశంసించిన సంస్థ ప్రతినిధులు, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇది ఇలా ఉంటే ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో ఆత్మవిశ్వాసం, గుర్తింపు, ఆనందాన్ని పెంపొందించడంతో పాటు, 'కళ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలి' అనే సందేశాన్ని చాటింది.

## 'వేద న్యూస్' ఎఫెక్ట్

**- ప్రాంతీయ నేత్ర వైద్యశాల బోర్డు పేరు మార్పు**




**వేద న్యూస్, వరంగల్:**

"వేద న్యూస్' తెలుగు దిన పత్రిక ప్రచురించిన కథనానికి స్పందన వచ్చింది. ఈ ఏడాది అక్టోబర్ 5న 'అగో ఇదేంది.. తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్పత్రి' శీర్షికన వార్తా కథనం ప్రచురితం కాగా, దానికి స్పందన వచ్చింది. వరంగల్ ఆటోనగర్ లోని ప్రాంతీయ నేత్ర వైద్యశాల బోర్డుపై "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం" అని రాసి ఉండటం చూసి స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతిని 'వేద న్యూస్' ప్రస్తావించింది. స్పందించిన ఆస్పత్రి వారు ప్రాంతీయ నేత్ర వైద్యశాల బోర్డుపై "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం" అని రాసి ఉన్న చోట తెలుపు రంగు వేయించారు. రీజినల్ గవర్నమెంట్ ఐ హాస్పిటల్ వరంగల్ అని మాత్రమే అని కనిపించేలా చేశారు. కాగా, "తెలంగాణ ప్రభుత్వం" అని ఆ తెలుపు రంగు స్థానంలో రాయించాలని కొందరు స్థానికులు సూచిస్తున్నారు.

## ప్రధానితో సీఎం రేవంత్ భేటీ

- భవిష్యత్తు తెలంగాణ కోసం దీర్ఘకాల ప్రణాళిక
- తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం



**వేద న్యూస్, డెస్క్:**

తెలంగాణ అభివృద్ధి ధ్యేయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర భవిష్యత్ దిశగా పాతికేళ్ల టార్గెట్‌తో తెలంగాణ రైజింగ్ 2047 అనే విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు ప్రభుత్వం తెలిపింది. త్వరలో జరగబోయే గ్లోబల్ సమ్మిట్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించి, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచాలని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఉద్దేశ్యంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖులను మిగతా 3వ పేజీలో..

**వికలాంగుల సాధికారత**

## దేశ బాధ్యత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- సమాన హక్కుల దిశగా సామాజిక మార్పు అవసరం
- దయ కాదు, గౌరవమే ప్రాతిపదిక కావాలి
- ప్రభుత్వ చర్యలను రాష్ట్రపతి ప్రశంస



**న్యూఢిల్లీ, వేద న్యూస్ :**

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగుల సాధికారతకు సేవలు అందించిన వ్యక్తులు మరియు సంస్థలకు ఈ సంవత్సరం జాతీయ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూఢిల్లీలో ప్రదానం చేశారు. మిగతా 3వ పేజీలో..

## త్వరలో 40 వేల ఉద్యోగాల భర్తీ

- ☐ సీఎం రేవంత్‌రెడ్డి
- ☐ హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**వేద న్యూస్, హుస్నాబాద్:**

త్వరలో మరో 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల్లో మొత్తం లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. 'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు' లో భాగంగా హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.హుస్నాబాద్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గత పదేళ్ల కాలంలో నిర్లక్ష్యానికి గురైన గౌరెల్లి రిజర్వాయర్ పనులను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. గడీలు, పెత్తందార్లకు వ్యతిరేకంగా సర్దార్ పాపన్న గౌడ్ గారి నాయకత్వంలో బహుజనుల రాజ్య స్థాపనకు ఇక్కడి నుంచి శ్రీకారం చుట్టారని ఆ ప్రాంత ప్రాధాన్యతను గుర్తుచేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి కరీంనగర్ జిల్లా అండగా నిలిచిన తీరు, సోనియా గాంధీ ఇచ్చిన మాట, తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాలని డిసెంబర్ 3 న తెలంగాణ కోసం శ్రీకాంతా చారి బలిదానం చేసుకున్న ఘటనను ముఖ్యమంత్రి మిగతా 3వ పేజీలో..

వేద న్యూస్



# ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం ద్వారా సైబర్ నేరాల పట్ల అవగాహన

- సైబర్ నేరాల నివారణపై పోలీస్ శాఖ కృషి
- వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు




**వేద న్యూస్,నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

వేములపల్లి మండల వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో, "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో 42 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించు చున్నట్లు వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు ప్రతివారం ఒక్క ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాల రూపంలో చేపట్టబడుతుందని పేర్కొన్నారు. "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్‌ను విడుదల చేశారు.దేశవ్యాప్తంగా ప్రతీ రోజూ సుమారు రూ.2 వేల కోట్లు సైబర్ మోసాల ద్వారా నష్టం జరుగుతోందని అన్నారు. దీనిని నివారించగల మార్గం ప్రజల్లో అవగాహన పెంపుదలేనని చెప్పారు. చదువుకున్న యువత సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటే తమ కుటుంబ సభ్యులకు, పరిసరాల్లోని ప్రజలకు కూడా తెలియజేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే సైబర్ నేరగాళ్లు అనుమానాస్పద లింకులు, ఫైళ్ళు పంపిస్తే క్లిక్ చేయవద్దని సూచించారు.ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని (www.cybercrime.gov.in) లో ఫిర్యాదు చేస్తే పోలీస్ స్టేషన్ తక్షణ చర్య తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు పంచాయతీ కార్యదర్శి జానీ, కానిస్టేబుల్ కిషన్,రామ నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుంది

- ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్



**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు అన్నీ విధాలుగా ఆదుకుంటున్నారని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, వైట్ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు ఇలా అనేక పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరు ƒ ✓యిందని అన్నారు. కొన్ని గ్రామాలల్లో బిజెపి పార్టీ కొంత మేరకే ఉందని స్పష్టం చేశారు. అదేవిధంగా ఈ సర్పంచ్ ఎన్నికలలో బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ 100 కు 100 శాతం గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి బలపర్చిన అభ్యర్థి బద్దం వసంత - సంజీవ్ రెడ్డికి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మాజీ జడ్పిటీసి నారోజీ గంగారాం, పత్తి రాము, పార్వతి ప్రవీణ్, తోట్ల గంగారాం, సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, షేక్ సుభాని పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**వేద న్యూస్,నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన దివ్యంగ క్రీడల పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లాలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా పోటీలలో దివ్యాంగులు క్రీడా స్ఫూర్తితో ఆడారని కలెక్టర్ అన్నారు. క్రీడల ద్వారా మానసిక, శారీరక సామర్థ్యాలు పెంపొందించుకోవడంతో పాటు, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. సమాజంలోని అందరితోపాటు, దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని , ఇందుకుగాను విద్య, వైద్యం, ఉపాధి, నైపుణ్య అభివృద్ధి వంటి రంగాలలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడానికి రెవిన్యూ డివిజన్లు,మండలాలలో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ప్రత్యేక ప్రజావాణిలో దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం బ్యాటరీ మోటార్ వెహికల్స్, పింఛన్లను ప్రభుత్వం ఇస్తున్నదని, దివ్యాంగుల ఇతర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. దివ్యాంగులు బాగా చదువుకోవాలని, అన్ని రంగాలలో అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ పి.రమేష్,జిల్లా సంక్షేమ సంక్షేమ అధికారి కృష్ణవేణి,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిఇఓ బిక్షపతి ,జిల్లా క్రీడలు,యువజన సేవల అధికారి అక్బర్ అలీ,సిడిపిఓ హరిత తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కోకిరాల కుటుంబ ప్రభావం


- 13 గ్రామాల్లో అభ్యర్థులకు జోష్ !



**వేద న్యూస్,కాసిపేట:**

కాసిపేట మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు ఉత్కంఠతరం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంచిర్యాల ఎమ్మెల్యే కోకిరాల ప్రేమ్ సాగర్ రావు దేవాపూర్ ఆదాని కంపెనీ కార్మిక సంఘం అధ్యక్షుడు కోకిరాల సత్యపాలరావు మద్దతు ప్రకటించిన అభ్యర్థులకు బలమైన ప్రజా గాలి వీచుతోంది. బుధవారం ధర్మరావుపేటలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ బలపరుస్తున్న అభ్యర్థుల వివరాలు ప్రకటించారు ఈ సందర్భంగా దేవాపూర్ అదానీ కంపెనీ కార్మిక సంఘం అధ్యక్షులు కోకిరాల సత్యపాల్ రావు మాట్లాడుతూ "తమ తండ్రి స్వర్గీయ కోకిరాల రఘుపతిరావు ప్రజాసేవా పరంపర, వారి మంచి పనులపై ప్రజలకు ఉన్న నమ్మకం వల్లే అభ్యర్థులు కోకిరాల కుటుంబం వైపు చేరుతున్నారు అని అన్నారు. ఈ ఎన్నికల్లో మా అభ్యర్థులు ఘన విజయం సాధించటం ఖాయం" అని తెలిపారు.22 గ్రామాలలో పోటీలు జరుగుతు న్నప్పటికీ, ధర్మారావుపేట్ గ్రామంలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారై ముందుగానే గెలుపు పతాక ఎగరవేసింది. మిగతా గ్రామాల్లో కూడా కోకిరాల కుటుంబం మద్దతు ఉన్న అభ్యర్థులు బలమైన ఆధిక్యంలో ఉన్నారని స్థానికులు వెల్లడిస్తున్నారు. ఈ సందర్భంగా తమ అభ్యర్థుల జాబితా వెల్లడించారు. గట్రావ్ పల్లి మేస్రం వెంకటలక్ష్మి, మల్కపల్లికోట్నాక రాఘు, ధర్మారావుపేట్ జుగునాకా రాధా (ఏకగ్రీవం), కొండాపూర్ ఒల్లాపు రాజు, దేవాపూర్‌రాయి సిడం రాందాస్, మద్దిమడ భీమిని మాదవి లత, మామిడి గూడ (తండా) బుల్యా సుజాన్య, లంబాడితండా (కే)బోడ బలరాం పెద్దనపల్లి వేములకృష్ణ, రొట్టేపల్లిఆత్రం కలావతి వెంకటాపూర్ అడే శంకర్, సోనాపూర్‌మహేందర్,కోమటి చేను జాడి మాణిక్యం ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధం తిరుపతి, మాజీ ఎంపీటీసీ పర్వతి మల్లేష్, శేఖర్ రావు, కనక రాజు, ఎంబడి కిషన్, కూకట్ల దేవేందర్, చారి, అనంత రావు ఆత్రం చిన్ను కోకిరాల రఘుపతిరావు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య గిరీష్ ని సన్నిధిలో శబరిగిరీసునికి అభిషేకం



**వేద న్యూస్,శాయంపేట:**

శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలోని శబరిగిరీసుడు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి, వినాయకునికి కుమారస్వామికి బుధవారం ఉదయం పాలు, పెరుగు ,తేనె ,నెయ్యి ,పంచదార పంచామృతాలతో దేవాలయ చైర్మన్ గురుస్వామి సామల బిక్షపతి ఆధ్వర్యంలో మాల ధరించిన అయ్యప్ప స్వాములు అభిషేకం నిర్వహించినారు. అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందగట్ల రమేష్, మార్త సుమన్, గట్టు కిషన్, లోకబోయిన కుమారస్వామి, బాసని బాలకృష్ణ ,కొత్తపెల్లి రవీందర్, సామల నాగరాజు ,వనం విశాల్ , కోమటి రవికమల్ ,ఉజ్జేతుల శ్రీకాంత్ ,ముల్కనూరి సంజయ్ భక్తులు పాల్గొన్నారు.

# కాసిపేటలో నామినేషన్ల హోరాహోరీ

- అర్ధరాత్రి వరకు అభ్యర్థుల రద్దీ
- 22 పంచాయతీలకు 506 నామినేషన్లు



**వేద న్యూస్, కాసిపేట:**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ఉత్సాహం మంగళవారం రాత్రివేళ పుంజుకుంది. నామినేషన్ల చివరి రోజు కావడంతో అభ్యర్థులు, అనుచరులు భారీ సంఖ్యలో కేంద్రాలకు చేరుకు న్నారు. అర్ధరాత్రి వరకూ క్యూలైన్లలో నిలబడి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం ఎన్నికల?న్ని మరింతగా పెంచింది.మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు మంగళవారం ఒక్క రోజే సర్పంచ్ స్థానాలకు 78, వార్డు సభ్యుల స్థానాలకు 318 నామినేషన్లు సమర్పించగా, మొత్తం నామినేషన్ల గడువు ముగిసే సరికి 22 సర్పంచ్ పదవులకు 113 మంది, 190 వార్డు స్థానాలకు 393 మంది పోటీదారులు బరిలో నిలిచారు.

**గ్రామాల వారీగా నామినేషన్ల వివరాలు**

కాసిపేట: సర్పంచ్ 6, వార్డులు 23
మామిడిగూడ: సర్పంచ్ 7, వార్డులు 10
సోమగూడెం (కే): సర్పంచ్ 4, వార్డులు 17
లంబాడితండా (కే): సర్పంచ్ 6, వార్డులు 20
ముత్యంపల్లి: సర్పంచ్ 3, వార్డులు 24
చిన్న ధర్మారం: సర్పంచ్ 4, వార్డులు 9
పెద్దనపల్లి: సర్పంచ్ 3, వార్డులు 20
కోమటిచేదు: సర్పంచ్ 9, వార్డులు 20
పల్లంగూడ: సర్పంచ్ 4, వార్డులు 16
బుగ్గగూడ (కే): సర్పంచ్ 2, వార్డులు 12
కోనూరు: సర్పంచ్ 6, వార్డులు 17
కొండాపూర్: సర్పంచ్ 9, వార్డులు 16
తాటిగూడ: సర్పంచ్ 5, వార్డులు 15
ధర్మారావుపేట: సర్పంచ్ 1, వార్డులు 11
లంబాడితండా (డీ): సర్పంచ్ 7, వార్డులు 17
మల్కెపల్లి: సర్పంచ్ 4, వార్డులు 20
రొట్టెపల్లి: సర్పంచ్ 2, వార్డులు 11
సోనాపూర్: సర్పంచ్ 3, వార్డులు 13
వెంకటాపూర్: సర్పంచ్ 2, వార్డులు 9
గట్రాంపల్లి: సర్పంచ్ 2, వార్డులు 15
దేవాపూర్: సర్పంచ్ 15, వార్డులు 59

చివరి రోజు అత్యధిక నామినేషన్లు దేవాపూర్, ముత్యంపల్లి, లంబాడి తండా, కోమటిచేదు పంచాయతీల్లో నమోదయ్యాయి. నామినేషన్ కేంద్రాల వద్ద సందడి, అభ్యర్థుల ఊరేగింపులు, డప్పుల వాయిద్యాలు, మద్దతుదారుల నినాదాలు ఎన్నికల ఉత్కంఠను మరింత పెంచాయి. పోలీసులు, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణను క్రమబద్ధంగా నిర్వహించారు. నామి నేషన్ల పరిశీలన అనంతరం బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా విడుదల కానుంది.

# వార్డు సభ్యులుగా రాజేందర్, శ్రీకాంత్, రమేష్





**వేద న్యూస్, ఆసిఫాబాద్ ప్రతినిధి:**

ఆసిఫాబాద్ మండలం మోతుగూడ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులుగా బిజెపి పార్టీ బలపరిచిన గ్రామపంచాయతీ కి చెందిన బోయిరే రాజేందర్, దూడిసే శ్రీకాంత్, కురట్ కార్ రమేష్ లు బుధవారం గ్రామస్తులతో కలిసి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులైన తమకు అవకాశం ఇవ్వాలని కోరారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

- మోతుగూడ సర్పంచ్ అభ్యర్థి బొట్టుపల్లి గోపాల్



**వేద న్యూస్, ఆసిఫాబాద్ ప్రతినిధి:**

మోతుగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ గా తనకి అవకాశం ఇస్తే గ్రామపంచాయతీ అభివృద్ధి కి కృషి చేస్తానని బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బొట్టు పల్లి గోపాల్ అన్నారు. బుధవారం మోతు గూడ గ్రామపంచాయతీ లో తన నామి నేషన్ ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుడైన తనను గెలిపిస్తే గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దుతానని చెప్పారు. అంతకుముందు వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరరావు తో కలిసి ర్యాలీతో నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. అతనితో పాటు వార్డు సభ్యులుగా దూడీసే శ్రీకాంత్, బోయిరే రాజేందర్, కురాట్ కార్ రమేష్ లు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రసాద్, దీపక్, రాజు ర, మోతుగూడ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి లునవత్ కిషన్

**వేద న్యూస్, పాపన్నపేట:**

మెదక్ జిల్లా పాపన్నపేట మండల్ పరిధిలోని ప్రత్యేక అంబ్రియ తండా గ్రామ పంచాయతీ గ్రామాన్ని ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి గెలిపిం చాలని కాంగ్రెస్ అభ్యర్థిపు లునవత్, కిషన్ తండ్రి సక్రియ కోరారు.బుధవారం నాడు సర్పంచ్ భరిలో ఎకగ్రీవంగా వ్యక్తులు ఏనుకోవవడం జరిగింది, ఉదయం గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ స్వీకరణ కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీలు, వీధి లైట్లు, విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి పెడతానని పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారిస్తానన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆదుకుంటానని చెప్పారు. ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందకపోయినా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. నన్ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు గ్రామ కార్యకర్తలు గోపాల్ నాయక్, మేగ్య నాయక్, పుల్సింగ్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాపన



**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండల కేంద్రంలోని రాయ కూర్ గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వ ర్యంలో బుధవారం గ్రామదేవతల విగ్రహాలను ప్రతిష్టటించారు. గ్రామం లో ని ప్రధాన వీధుల గుండా మహిళలు మంగళ హారతులతో ఊరేగింపుగా తీసుకొచ్చి గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో 40 వేల ఉద్యోగాల భర్తీ

ప్రస్తావిస్తూ, శ్రీకాంతా చారి ఆశయ సాధనలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు.ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడిన ప్రజాప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో భవిష్యత్తులో తెలంగాణను ఏ విధంగా అభివృద్ధి చేయాలన్న ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా వంటి వ్యవసాయ రంగంలో 1.04 లక్షల కోట్ల రూపాయలను వెచ్చించినట్టు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్, రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాల భర్తీ.. ఇలా చెప్పుకుంటూ వెళితే అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తుచేశారు. కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , తుమ్మల నాగేశ్వరరావు , పొన్నం ప్రభాకర్ , గడ్డం వివేక్ వెంకటస్వామి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధానితో సీఎం రేవంత్ భేటీ

హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధానిని ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు సమాచారం. భేటీ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన ప్రత్యేక ఆహ్వాన పత్రికను ప్రధానికి అందజేశారు. భవిష్యత్తు రాష్ట్ర ప్రణాళికను ప్రధానికి వివరించిన సీఎం, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంతో తెలంగాణ ముందుకు సాగుతోందని చెప్పారు. నీతి ఆయోగ్ సూచనలు, నిపుణుల లోతైన చర్చలతో తయారైన విజన్ డాక్యుమెంట్‌ను సమ్మిట్‌లో ఆవిష్కరించనున్నట్లు ఆయన వెల్లడించారు. కేంద్ర సహకారం ఉంటే అభివృద్ధి లక్ష్యాలు మరింత వేగంగా సాధ్యమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అభివృద్ధి పనుల నిమిత్తం కేంద్ర మద్దతు కోరిన ముఖ్యమంత్రి రేవంత్, హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని కోరారు. మొత్తం 162.5 కిలోమీటర్ల పొడవుతో రూ.43,848 కోట్ల వ్యయంతో జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు కేంద్రం ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ ఉత్తర భాగానికి కేబినెట్ ఆమోదం, ఫైనాన్షియల్ అప్రూవల్ ఇవ్వాలని, దక్షిణ భాగ నిర్మాణానికి అనుమతులు ఇచ్చేయాలని కోరారు. రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును త్వరితగతిన ప్రారంభించాలని ప్రతిపాదించారు. అదనంగా హైదరాబాద్ – అమరావతి – బందర్ పోర్ట్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే, హైదరాబాద్ బెంగుళూరు హై స్పీడ్ కారిడార్ కోసం ప్రత్యేక చొరవ చూపాలని కేంద్రాన్ని కోరారు. టైగర్ రిజర్వ్ మీదుగా మన్ననూర్ – శ్రీశైలం వరకు ఫోర్ లేన్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం ఇవ్వాలని ముఖ్యమంత్రి ప్రధానికి వినతిపత్రం అందించారు.

## వికలాంగుల సాధికారత

# దేశ బాధ్యత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




పురస్కార గ్రహీతల కృషి దేశానికి గర్వకారణమని ఆమె అభినందించారు. రాష్ట్రపతి మాట్లాడుతూ, వికలాంగుల పట్ల సేవ చేయడం మాత్రమే కాదు, వారి హక్కులను పరిరక్షించే దిశగా సమాజం, ప్రభుత్వం కలిసి ముందుకు రావాలని సూచించారు. వికలాంగులను రక్షణకు పాత్రులుగా కాకుండా సమాన హక్కులు కలిగిన భాగస్వాములుగా చూడాల్సిన సమయం ఆసన్నమైందని ఆమె పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి పట్ల దయ ఆధారంగా చూసే సమాజం కంటే, గౌరవం ఆధారంగా స్వీకరించే సామాజిక వాతావరణమే నిజమైన సమావేశక సమాజాన్ని నిర్మిస్తుందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. డివ్యాంగుల ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించే సంస్కృతి అవసరమని ఆమె అన్నారు. వికలాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చట్టపరమైన చర్యలు, విధానాలు, పరిపాలనా మార్పులను రాష్ట్రపతి ప్రశంసించారు. సమాన అవకాశాలు, సాంకేతిక సహకారం, సులభతర సేవలు వంటి అంశాల్లో ప్రభుత్వం జరుపుతున్న కృషి భవిష్యత్‌లో మరింత ఫలప్రదం కావాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## పంచాయతీ ఎన్నికల్లో

# నామినేషన్ పత్రాల చోరీ కలకలం

- తాళాలు పగలగొట్టి పత్రాలు ఎత్తుకెళ్లిన దుండగులు
- ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకం లేదన్న అధికారులు

**వికారాబాద్, వేద న్యూస్ :**




వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలోని గొట్లపల్లి క్లస్టర్ లో పంచాయతీ ఎన్నికల నామి నేషన్ కేంద్రంలో జరిగిన చోరీ కలకలం రేపింది. గుర్తు తెలి యని వ్యక్తులు పంచాయతీ కార్యాలయ తాళాలను పగల గొట్టి లోపల ప్రవేశించి పలు నామినేషన్ పత్రాలను ఎత్తుకె ళ్లినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామాలలో ఆందోళన నెలకొన్నా, ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకం ఉండదని అధికారులు స్పష్టం చేశారు. గొట్లపల్లి, హన్మాపూర్, గిర్మాపూర్, జైరాం తండా (ఐ) గ్రామాలకు కలిపి ఒకే కేంద్రంలో నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఉదయం కార్యాలయానికి వచ్చిన సిబ్బంది తాళం పగలగొట్టిన దృశ్యాన్ని గమనించి, అధికారులకు సమాచారం అందించారు. లోపల నామినేషన్ పత్రాలు చిందరవందరగా ఉండటంతో వెంటనే పరిశీలన ప్రారంభించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఆర్ఓ కోటయ్య, ఏఆర్ఓ అంజయ్య సమీక్షించగా హన్మాపూర్, గిర్మాపూర్, జైరాం తండా గ్రామాలకు సంబంధించిన పత్రాలు కనిపించకపోవడం నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసు అధికారులు, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. పత్రాలు భౌతికంగా లేకపోయినా అన్ని నామినేషన్ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశామని అధికారులు తెలిపారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని, గ్రామ ప్రజలు భయపడవద్దని వారు భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి

**వేద న్యూస్,ఇల్లంతకుంట:**



వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని ఏ ఎం వి ఐ రజనీ దేవి పేర్కొన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు. అగ్రికల్చర్ పేరుతో ఉన్న ట్రాక్టర్లను రవాణాకు వినియోగించరాదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారము వాహనాల నంబర్ ప్లేట్లు ఉండాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. తనిఖీలలో 10 వాహనాలను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా

- బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి దుంపల సౌజన్య రత్నాకర్ రెడ్డి




**వేద న్యూస్, శాయంపేట:**

హనుమకొండ జిల్లా శాయంపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామ ప్రజలు తనని ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆరేపల్లి గ్రామ సర్పంచి అభ్యర్థి సౌజన్య రత్నాకర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసారు. సర్పంచ్ అభ్యర్థి సౌజన్య రత్నాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పారదర్శక పాలన సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం ఇవే తన ప్రాధాన్యధాని మాట్లాడారు. నిరంతరం ప్రజాసేవ చేయడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్రజల హృదయాల్లో నిలవడమే నా లక్ష్యం అంటూ ప్రజల ఆశీర్వాదం కోరారు. గ్రామ ప్రజల అభిమానం సహకారం తమ విజయం నిర్ణయిస్తుంది అన్నారు.

# ఎన్నికలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

- ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి
- ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్



**వేద న్యూస్,నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు ప్రశాంత ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా గ్రామస్తులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ అన్నారు.గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా నార్కట్ పల్లి, యల్లారెడ్డి గూడెం గ్రామ ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందునగా ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలు పాటించాలని,ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా విని యోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ప్రజా రక్షణ, భద్రత పోలీసుల లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయభ్రాం తులకు, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియో గించుకోవడంలో పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో ఏన్నికల ప్రచార సమయంలో ఒకరికొకరు రెచ్చగొట్టే మాటలు, విద్వేషాలకు తావు లేకుంకుండా ఎలాంటి విభేదాలు,వర్గపోరు సృష్టించకుం డా ఉండాలని అన్నారు.ముఖ్యంగా యువత అనవసర గొడవలకు వెళ్లి కేసుల్లో ఇరుక్కోకూడదని, కేసులు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగా లు రావని సూచించారు.ఎన్నికలు వస్తూ పోతూ ఉంటాయని, గ్రామంలో ప్రతిరోజూ ఒకరినొకరు చూసుకుంటూ జీవించాల్సి ఉంటుందని, అందువల్ల ప్రజలు ఐక్యతను పాటించాలని సూచించారు. ఓటు హక్కును ప్రశాంతంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు.గత ఎన్నికల్లో గొడవలకు కారణమైన వారిని ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందని, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరిగి ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అదేవిధంగా ప్రతి గ్రామంలో బెల్ట్ షాప్లను ఇప్పటికె మూసి వేయించామని, ఏవరైనా అమ్ముతునట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.జిల్లాలో నగదు, మద్యం, ఇతర ఉచిత పంపిణీలపై కట్టుదిట్టమైన నిఘా పెట్టినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టి మద్యం, నగదు లేదా ఉచితాలు పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించి, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి సమస్యలు ఉన్న మీ విలెజ్ అధికారికి గాని అధికారులకు తెలియపరిచాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి సిఐ నాగరాజు, ఎస్సై క్రాంతికుమార్, గ్రామ ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ ఎస్ఐ జునైద్





**వేదన్యూస్,రాజన్న సిరిసిల్ల:**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేపట్టిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్"అవగాహన కార్యక్రమం భాగంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎస్.ఐ జునైద్ మాట్లాడుతూ సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే అవగాహన తప్పని సరి అని డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని అనుమానాస్పద లింకులు, ఒటీపీ లు, బ్యాంక్ వివరాలు పంచుకోవద్దు అని సూచించారు.ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచారం, మరియు ఫోటోలను ఇతరులతో పంచుకో కూడదు అని సూచించారు. ప్రస్తుత కాలంలో వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి అని ఏదైనా మోసం జరిగిన వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలి" అని సూచించారు.ఈ యొక్క కార్యక్రమం లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు తమ ఇంట్లో వాళ్ళకు అవగాహన కల్పించాల్సి ఉంటుందని ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నియంత్రణ లో తమవంతు పాత్ర పోషించాలని అన్నారు.

# రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ ఆందోళన

- హిందూ దేవతలను అవమానించారని ఆరోపణ
- సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించమన్న హెచ్చరిక

**వేద న్యూస్, హైదరాబాద్ :**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందూ దేవతలను అవమానించాయని ఆరోపిస్తూ బీజేపీ నేతృత్వంలో హైదరాబాద్‌లో ఆందోళనలు జరిగాయి. బీజేపీ యువజన మోర్చా తెలంగాణ అధ్యక్షుడు గణేష్ కుందే నాయకత్వంలో వందలాది కార్యకర్తలు కాంగ్రెస్ పీసీసీ కార్యాలయాన్ని ముట్టడి చేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మకు నిప్పంటించారు. ఆందోళనకారులు, రేవంత్ వ్యాఖ్యలు కోట్ల మంది హిందువుల మతభావాలను దెబ్బతీశాయని, ఇది మతపరమైన అసహనం పెంచే చర్య అని ఆరోపిం చారు. సనాతన ధర్మాన్ని లక్ష్యంగా చేసుకునే వ్యాఖ్యలను ప్రజలు సహించబోరని బీజేపీ కార్యకర్తలు తెలిపా రు. మతపరమైన భావాలను ఎగతాళి చేసే చర్యలను అడ్డుకోవడంలో తమ పార్టీ దృఢంగా ఉంటుందని వారు ప్రకటించారు. ప్రజల విశ్వాసాలపై దాడులు జరుగుతుంటే మౌనంగా ఉండబోమని, దేవతలను వెక్కిరించే ప్రవర్తనకు ప్రతిస్పందన తప్పదని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. హిందూ ధర్మాన్ని రక్షించడం తమ బాధ్యత అని, దీని కోసం అవసరమైతే తీవ్రంగా పోరాడతామని హెచ్చరించారు. తెలంగాణ రాజకీయాల్లో వేడెక్కుతున్న వాతావరణంలో ఈ ఆందోళనలు మరింత ఉద్రిక్తత సృష్టించే అవకాశముందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

వేద న్యూస్

గురువారం డిసెంబర్ 04, 2025

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా బుధవారం కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్ లోని ఎన్నారై ఆడిటోరియం హాల్ నందు జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ముందుగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగులు అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని, చాలా ప్రతిభావంతులని తెలిపారు. వరంగల్ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగులు అందరూ సంఘాలుగా ఏర్పాటు అవ్వాలని కోరడం జరిగింది. ప్రతి సంఘంలో ఐదుగురు నుండి 15 మంది వరకు ఆ సంఘంలో సభ్యులుగా ఉంటారు. సంఘంలో చేరిన దివ్యాంగ సభ్యులకు మాత్రమే డీఆర్డీఏ తరపున ఒక్కొక్క సంఘానికి రూ. 20 లక్షల దాకా బ్యాంకు నుండి లోన్లు ఇప్పటించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా జరిగే ప్రతి సంక్షేమ పథకాలను దివ్యాంగులు అందరూ కూడా ఉపయోగించు కోవాలని కోరారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి మాట్లాడుతూ దివ్యాంగులను గౌరవించుకోవడం మనందరి బాధ్యతగా చెప్పారు. అలాగే జిల్లా సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులకు అందే ప్రయోజనాలని పలు సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఇటీవలే దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం వచ్చిన నోటిఫికేషన్ లో భాగంగా అర్హత కలిగిన దివ్యాంగులను జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలోఎంపిక చేయడం జరిగిందని, త్వరలో ఎంపిక చేసిన దాని ఆధారంగా వారికి పరికరాలు అందిస్తామని తెలిపారు.

# ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే గెలుపు



- హుజూరాబాద్ లో బీఆర్ఎస్ కి భారీ షాక్
- వరుస చేరికలతో సమరోత్సహంలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్
- ప్రణవ్ నాయకత్వాన్ని బలపరుస్తూ నియోజకవర్గవ్యాప్తంగా భారీగా చేరికలు
- రాజపల్లి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ లో చేరిక

**వేద న్యూస్, హుజూరాబాద్ :**

స్థానిక పోరులో కాంగ్రెస్ పార్టీ మరింత దూకుడు పెంచింది.ఓ వైపు అభివృద్ధి కొనసాగిస్తూనే మరోవైపు రాజకీయంగా హుజూరాబాద్ గడ్డపై కంచుకోటను ఏర్పరుచుకుంటుంది. తాజాగా బుధవారం రోజున హుజూరాబాద్ మండలం రాజపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ నోముల నాగరాజు,శ్రీనివాస్ యాదవ్,రమేష్ యాదవ్ లు బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయ దంఖా మోగిస్తుందని,ప్రతిపక్ష పార్టీలకు అభివృద్ధి గురించి చెప్పే అవకాశం లేక సోషల్ మీడియాలో అబద్దాల పోస్టులు పెడుతున్నారని, కానీ వాటిని ప్రజలు నమ్మడం లేదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,అలుమల్ల సురేందర్ రెడ్డి,సురేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భారత్ వికాస్ పరిషత్ ఛారిట్రబుల్ ట్రస్ట్ సేవలు హర్షనీయం

**వేద న్యూస్, హనుమకొండ :**

భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ట్రస్టు హైదాబాద్ వారు పేద విద్యార్థులను అక్కున చేర్చుకొని వారికి ఉపకార వేతనాలను అందించటం హర్షణియమనీ కాజిపేట్ ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం హన్మకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ లో బివిపి ఓరుగల్లు శాఖ ఆధ్వర్యాన భారత్ వికాస్ పరిషత్ ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో పేద తల్లితండ్రులు కోల్పోయిన విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హజరైన ఆయన మాట్లాడుతూ, పెద విద్యార్థులు ఒకలక్ష్యాన్ని నిర్దేశించుకొని, తల్లిదండ్రులు గర్వపడేలా తమ లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. మార్పు అనేది ఒక్క వ్యక్తి పూనుకొంటేనే సాధ్యపడుతుందని, గాంధీ అబ్దుల్ కలాం ఆజాద్ ల జీవితాలే దానికి నిదర్శనమనీ, విద్యార్థులు స్వామి వివేకానందుని స్ఫూర్తితో తమవ్యక్తిత్వ నిర్మాణం చేసుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు




– కాజీపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

# ప్రజలకు న్యాయం జరుగుతుందని భరోసా కల్పించాలి

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**

పోలీస్ స్టేషన్ కు వెళ్ళితే న్యాయం జరుగుతుందని ప్రజల్లో భరోసా కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ ప్రాంగణాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖకు గౌరవమర్యాదలు తీసుకవచ్చే విధంగా అధికారులు, సిబ్బంది వ్యవహరించాలని, రౌడీ షీటర్ల పట్ల మేతక ధోరణితో వ్యవహరించవద్దని అన్నారు. ఫిర్యాదులు వచ్చిన తక్షణమే స్పందించాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని సీపీ అధికారులు, సిబ్బందికి సూచించారు. చివర సీపీ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి కవిత, ఏ. ఎస్పీ శుభం ప్రకాష్, ఇన్స్ స్పెక్టర్ రమేష్ తో పాటు ఎస్ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



– సీపీ సన్ ప్రీత్ సింగ్

# వాహనాల మరమత్తులో జాప్యం లేకుండా చూడాలి



– కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

వాహనాల మరమత్తులో జాప్యం లేకుండా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మమునూరు ప్రాంతం లో గల ఎస్ వి వెహికల్ షో రూం లో మరమత్తుల కోసం వచ్చిన బల్దియా వాహనాలను, పోతన నగర్ లోగల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్వీ ఇంజనీరింగ్ వెహికల్స్ షో రూం లో మరమ్మతుల కోసం వచ్చిన బల్దియా కు చెందిన వాహనాలను ఆకస్మిక తనిఖీ చేపట్టి పరిశీలించి మాట్లాడుతూ వాహనాలను ఎంత సమయం లో రిపేర్ లు పూర్తి చేస్తున్నారని, వాహనాలకు ఎన్ని రకాల మరమత్తులు చేపడుతున్నారని యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వాహనాల మరమత్తులో జాప్యం లేకుండా చూడాలని షో రూం లో రిపేరింగ్ లో ఆలస్యం జరిగితే అట్టి ప్రభావం శానిటేషన్ పై పడుతుందని కావున బల్దియా వాహనాలు మరమ్మత్తు లకు వచ్చిన తరుణం లో సాధ్యమైనంత తొందరగా పూర్తి చేసి పంపించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈలు మహేందర్, రవి కుమార్, మాధవి లత, ఏఈ లు సంతోష్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# మానసిక సమస్యలతో వివాహిత ఆత్మహత్య

**– ఫ్యాన్‌కు ఉరివేసుకుని (28)ఏళ్ల మహిళ బలి**

**వేద న్యూస్,ఇల్లంతకుంట:**




రాజన్న సిరిసిల్ల జిల్లా ? ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో విషాదం నెలకొంది. గత కొంతకాలంగా మానసిక సమస్యలతో చికిత్స పొందుతున్న ఒక వివాహిత మహిళ తన ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.?గ్రామానికి చెందిన కుమ్మరవేణి లత (28), భర్త నాగరాజు. లత కొంతకాలంగా మానసిక రుగ్మతతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో లత తాడుతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.?ఈ సంఘటనపై మృతురాలి తల్లి, పసుపుల లక్ష్మి, పోలీసులకు ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు మేరకు ఎస్సై సిరిసిల్ల అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.మృతురాలు లతకు ఐదు (5) సంవత్సరాల వయస్సు గల ఒక కుమారుడు ఉన్నాడని ధృవీకరించారు.

# తపాలా శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**వేద న్యూస్, ఆసిఫాబాద్ ప్రతినిధి:**




తపాలా శాఖ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ జిల్లా అధికారి గుంప స్వామి అన్నారు. బెజ్జూరు గ్రామానికి చెందిన రంగయ్య ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందాడు. రంగయ్య మూగవెల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నుండి ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా పాలసీ తీసుకోగా నామిని తారాబాయి (మృతుని భార్య) కి రూపాయలు రెండు లక్షలు చెక్కుని వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎంజె జెబివై యాక్సిడెంట్ పాలసీ, ఇతర పోస్టల్ పథకాలని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సతీష్ ,(ఐపిపిబి) సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ ఇతర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాంత్ చారి చిత్ర పటానికి నివాళులు

**వేద న్యూస్, కాసిపేట:**



తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడిగా నిలిచిన శ్రీకాంత్ చారి 16వ వర్ధంతిని కాసిపేట మండలంలోని దుబ్బగూడెం గ్రామంలో ప్రజా సంఘాలు గౌరవప్రదంగా నిర్వహించాయి. గోనెల శ్రీనివాస్, శ్రీలత ఆధ్వర్యంలో సోమవారం వర్ధంతి కార్యక్రమం జరగ్గా, అమరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు శ్రీకాంత్ చారి త్యాగాలు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరవలేనివని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆయన చేసిన త్యాగం ఈ తరం మాత్రమే కాక రానున్న తరాలకు కూడా ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొమ్ముల బాపన్న, చిన్న భీమయ్య, భోగి పోశం, సిరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



ములుగు రోడ్ అరెపల్లిలోగల పాఖాల కొత్తగూడకు చెందిన మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల ను బుధవారం వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి..స్టోర్స్ లో నిర్వహణ అపరిశుభ్రంగా ఉండడంపై, మెనూ ప్రకారం భోజనం ఉండక పోవడంపై డిప్యూటీ వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్, డిప్యూటీ వార్డెన్ లకు మెమోలు జారీ చేయాలని డిబిసిడిఓను ఆదేశించారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సబ్జెక్టులలో విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరీక్షించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలున్నాయని అడిగారు. ఏమైనా సమస్యలుంటే కంప్లైంట్స్ బాక్స్ లో వేయాలని సూచించారు. కలెక్టర్ వెంట డిబిసిడిఓ పుష్పలత తదితరులు ఉన్నారు.

# మహిళ, ఆమె ప్రియుడికి.. నిప్పంటించిన భర్త బంధువులు

**వేద న్యూస్ డెస్క్:**

మహిళ, ఆమె ప్రియుడిపై భర్త బంధువులు పెట్రోల్ పోసి నిప్పంటించారు. తీవ్రంగా కాలిన గాయాలైన వారిద్దరూ చికిత్స పొందుతూ మరణించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈ సంఘటన జరిగింది. మోఖంపురా ప్రాంతంలోని బరోలావ్ గ్రామానికి చెందిన 30 ఏళ్ల సోని భర్త ఆరేళ్ల కిందట మరణించాడు. ఆమెకు పదేళ్ల కుమారుడు, ఏడేళ్ల కుమార్తె ఉన్నారు. పదేళ్ల కుమారుడికి బాల్య వివాహం జరిగింది. కాగా, అదే ప్రాంతానికి చెందిన వివాహితుడైన 25 ఏళ్ల కైలాష్ గుర్జార్, సోని మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. మరోవైపు తీవ్రంగా కాలిన గాయాలైన సోని, కైలాష్‌ను జైపూర్‌లోని సవాయి మాన్ సింగ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో నవంబర్ 28న అర్ధరాత్రి వేళ పొలంలోని మంచెపై వీరిద్దరూ కలుసుకున్నారు. సోని భర్త తరుపు బంధువులు అక్కడకు చేరుకున్నారు. వారిద్దరిని కొట్టి అక్కడ కట్టేశారు. వారిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు.

వేద న్యూస్

గురువారం డిసెంబర్ 04, 2025

## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి
# క్షమాపణ చెప్పాలి కిషన్ రెడ్డి

- రేవంత్ వ్యాఖ్యలు భావోద్వేగాలను గాయపరిచాయన్న ఆరోపణ
- హిల్ట్ పాలసీపై కూడా తీవ్ర విమర్శలు



**హైదరాబాద్, వేద న్యూస్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందూ దేవుళ్లను అవమానించేవిగా ఉన్నాయని ఆరోపిస్తూ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. హిందూ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ధోరణి హిందూ దేవుళ్లను అవమానించడమేనని, దీనిపై హిందూ సమాజం మౌనం పాటించదని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కోట్లాది హిందువుల మనోభావాలను గాయపరిచేలా ఉన్నాయని అన్నారు. గతంలో కేసీఆర్ హిందుగాళ్లు, బొందుగాళ్లు అన్న వ్యాఖ్యలపై ప్రజలు ఇచ్చిన తీర్పు గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రజల విశ్వాసాలను దెబ్బతీసే ప్రయత్నం చేసే రాజకీయ నాయకులను సమాజం సహించబోదని హెచ్చరించారు. రాష్ట్రంలో రైతులకు ఒక విధానం, పారిశ్రామికవేత్తలకు మరో విధానం అనుసరించడంపై ఆయన విమర్శించారు. హిల్ట్ పాలసీని ఆలోచన లేకుండా అమలు చేస్తున్నారని, ఇది చిన్న రైతుల ప్రయోజనాలకు విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. నగరాభివృద్ధి పేరుతో ఎకరాల కొద్దీ భూములను వాణిజ్యీకరణ చేయడం ప్రమాదకరమని తెలిపారు. హైదరాబాద్‌లో 9 వేల ఎకరాల్లో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మించడం వల్ల ట్రాఫిక్, మౌలిక సదుపాయాలు, వాతావరణ సంబంధిత సమస్యలు మరింత తీవ్రత పొందే అవకాశముందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్యల కారణంగా పెట్టుబడులు తగ్గాయని గుర్తు చేస్తూ, హైదరాబాద్‌ను కూడా అదే దిశలో నడిపితే ప్రమాదం తప్పదని హెచ్చరించారు. గతంలో కేసీఆర్, ఇప్పుడు రేవంత్ – ఇద్దరూ తమను "ఏకైక మేధావులు"గా ప్రకటించుకునే తీరు రాష్ట్రానికి మంచిది కాదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విమర్శలు, చర్చలకు స్థలం ఉండాలి కానీ దేవతలను అవమానించే వ్యాఖ్యలకు స్థానం లేదని స్పష్టం చేశారు.

# భారత నౌకాదళ దినోత్సవం

- హిందూ మహాసముద్రంలో భారత ఆధిపత్యానికి పునాది వేసిన నౌకాదళం
- సాంకేతికత, స్వదేశీ రక్షణ తయారీ మన భద్రతా వ్యూహాల్లో కేంద్రబిందువు
- యువత, పరిశ్రమ, ప్రభుత్వం కలిసి పనిచేయాల్సిన సమయం ఇది

**వేద న్యూస్ డెస్క్:**

సరిహద్దులు రక్షించడం అంటే భూమి మీద మాత్రమే కాదు, సముద్రంలో, ఆకాశంలో, అంతరిక్షంలో కూడా దేశం తన స్థానం నిరూపించుకోవాలి. సముద్రం అనేది ఒక తప్పించుకోలేని యుద్ధ వేదిక. వాణిజ్యం, వనరులు, వ్యూహాత్మక ప్రయోజనాలు, నౌకాశ్రయాల నియంత్రణ ఇవన్నీ సముద్రం మీద ఆధారపడ్డాయి. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలంతా తమ నౌకాదళాన్ని అధునాతనంగా మార్చుకుంటున్నాయి. భారత్ కూడా అదే దారిలో ముందుకు సాగుతోంది. ఆ అభివృద్ధి, ఆ యుద్ధ సమర్థత, ఆ దేశభక్తిని గుర్తుచేసుకునే రోజు భారత నౌకాదళ దినోత్సవం. ప్రతి సంవత్సరం డిసెంబర్ 4న జరుపుకునే ఈ రోజుకు నేపథ్యం 1971లో పాకిస్తాన్‌పై సాధించిన చిరస్థాయి విజయం ఆపరేషన్ ట్రైడెంట్. ఆ పోరాటం కేవలం యుద్ధం కాదు, అది ఆత్మవిశ్వాసానికి, వ్యూహానికి, ధైర్యానికి ఒక ప్రతీక.

భారత నౌకాదళం ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన నౌకాదళాల్లో ఒకటిగా అభివృద్ధి చెందుతోంది. హిందూ మహాసముద్రం భారత భౌగోళిక రాజకీయాల్లో ప్రధాన వేదిక. చైనా వంటి దేశాలు తమ సముద్ర ఆధిపత్యాన్ని పెంచుకోవడానికి పాకిస్తాన్, శ్రీలంక, ఆఫ్రికా దేశాల్లో నౌకాశ్రయాలను ఏర్పాటు చేస్తున్నాయి. దీనికి ప్రతిస్పందనగా భారత్ తన వ్యూహాన్ని బలపరుస్తూ కీలక తీర ప్రాంతాల్లో నౌకాదళ స్థావరాలు, అణు శక్తితో నడిచే సబ్‌మెరిన్లు, స్టెల్త్ ఫ్రిగేట్లు, దూర సముద్ర పర్యవేక్షణ వ్యవస్థలు, నేవల్ సాటిలైట్ కమ్యూనికేషన్ వంటి వ్యవస్థలను నిర్మిస్తోంది. సముద్ర భద్రత అంటే ఇకపై గన్‌లు, రాకెట్‌లు మాత్రమే కాదుబీ అది సాంకేతికత, గూఢచారి సమాచారం, ఉపగ్రహ యుద్ధం ప్రధానమైన సమగ్రం.

ఇప్పటి యుద్ధాలు నిశ్శబ్దం, అచూకీ, అత్యంత వేగంతో జరుగుతున్నాయి. డ్రోన్లు, %ూా×% ఆధారిత నియంత్రణ, సెన్సార్ నెట్‌వర్క్‌లు సముద్రంలో దాగి ఉన్న ప్రమాదాలను ముందే గుర్తిస్తాయి. భారత్ ఈ రంగాల్లో వేగంగా ముందుకు సాగుతుండటం గమనించదగ్గ విషయం. ఇప్పటికే %×చీూ% విక్రాంత్, %×చీూ% విక్రమాదిత్య వంటి విమాన వాహక నౌకలు భారత్‌కు దూర సముద్రాల్లో ఆపరేషన్ చేసే సామర్థ్యాన్ని ఇచ్చాయి. ఈ తరం యుద్ధాలకు కీలకమైన నేవల్ ఏవియేషన్, మేరైన్ కమాండోలు, ఎలక్ట్రానిక్ యుద్ధ దళాలు వంటి ప్రత్యేక విభాగాలు భారత నౌకాదళాన్ని మరింత శక్తివంతం చేస్తున్నాయి.

సముద్ర భద్రత అంటే యుద్ధంలో విజయం మాత్రమే కాదు. ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, దొంగసేపై దాడులు, మానవతా రక్షణ ఇవన్నీ నౌకాదళం బాధ్యత. 2004 సునామీ, 2015 నేపాల్ భూకంపం, 2019 ఆఫ్రికా వరదలు, యెమన్ నుంచి పౌరుల రక్షణ వంటి సందర్భాల్లో భారత నౌకాదళం చేసిన సేవలు ప్రపంచానికి ఒక ఉదాహరణ. మానవతా సేవ, అత్యవసర రక్షణ, సకాలంలో స్పందన ఇవి యుద్ధం లాంటి ఘనతే.

ప్రపంచ జియోపాలిటిక్స్ మారుతోంది. భవిష్యత్తు యుద్ధాలు సముద్ర వనరులపై జరుగుతాయి. చమురు, గ్యాస్, ఖనిజాలు, ఫిషరీస్ ఇవన్నీ సముద్రంలో దాచబడి ఉన్నాయి. ఈ వనరులపై నియంత్రణ ఎవరిదో వారికి ఆర్థిక శక్తి, రాజకీయ ప్రభావం, రక్షణ ఆధిపత్యం దక్కుతుంది. భారత్‌కు 7,500 కిలోమీటర్ల తీర ప్రాంతం, 1386 ద్వీపాలు, మిలియన్ల చదరపు కిలోమీటర్ల ఆర్థిక ప్రదేశం ఉంది. ఈ ప్రాంతాన్ని భద్రపరచడం కేవలం జాతీయ గౌరవం కాదుబీ అది భవిష్యత్తు తరాల ఆర్థిక భద్రత.

ఇలాంటి పరిస్థితుల్లో స్వదేశీ రక్షణ తయారీ తప్పనిసరి. విదేశాల నుంచి కొనుగోలు చేయడం ఖర్చుతో కూడినదే కాకుండా, భద్రతా పరమైన ప్రమాదం కూడా. అందుకే ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' పేరుతో రక్షణ పరిశ్రమలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లను ప్రోత్సహిస్తోంది. నౌకాదళం కోసం రక్షణ సాంకేతిక పరిశోధనలు, డ్రోన్ డెవలప్మెంట్, సబ్‌మెరిన్ టెక్నాలజీ, హైపర్సోనిక్ ఆయుధాలు వంటి రంగాల్లో పెట్టుబడులు పెంచాలి. భారత్ ఆ పనిని సబ్‌మెరిన్ టెక్నాలజీ, హైపర్సోనిక్ ఆయుధాలు వంటి రంగాల్లో పెట్టుబడులు పెంచాలి. భారత్ ఆ పనిని ప్రారంభించింది, కానీ వేగం ఇంకా పెరగాలి.నౌకాదళ దినోత్సవం సందర్భంగా మనం గత విజయాలను సెలబ్రేట్ చేస్తాము.

ఈ రంగంలో కెరీర్ అవకాశాలు ఎక్కువ. ఇంజనీరింగ్, రోబోటిక్స్, , మెరైన్ సైన్సెస్, నావల్ ఆర్కిటెక్చర్ వంటి రంగాల్లో భారత యువత ప్రపంచ స్థాయిలో అవకాశాలను సాధించగలదు. మన విద్యాసంస్థలు సముద్ర రక్షణకు చెందిన శాఖలను బలోపేతం చేయాలి. సముద్ర భద్రత మీద అవగాహన పెంపొందించే కార్యక్రమాలు అవసరం. నౌకాదళ దినోత్సవం మన గర్వం మాత్రమే కాదుబీ మన బాధ్యతలను గుర్తుచేసే రోజు. సముద్రం అనేది ఒక దాగిన యుద్ధ రంగం. అక్కడ గెలిచినవారు ప్రపంచాన్ని నియంత్రిస్తారు. భారత్ ఈ పోటీలో ముందుకు రావాలంటే నౌకాదళ శక్తికి పెట్టుబడులు, సాంకేతికత, వ్యూహం, బుద్ధి, ధైర్యం అన్నీ కలిసివ రావాలి. ఈ దేశం కోసం నిశ్శబ్దంగా, నిరంతరం, అహర్నిశలు సముద్రాలను కాపాడుతున్న వీరులకు మన సెల్యూట్. వారి ధైర్యం, త్యాగం, కర్తవ్యనిష్ఠ మన స్వేచ్ఛకు కనిపించని బలమైన గోడ.

# లంచం కేసు అవినీతి నిరోధక శాఖ అదుపులో ముగ్గురు

**వికారాబాద్, వేద న్యూస్:**



వికారాబాద్ జిల్లా తాండూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్ మరియు జూనియర్ అసిస్టెంట్ సాయి కుమార్‌తో కలిసి, దస్తావేజు లేఖకుడు డి.సాయికుమార్, సహాయక దస్తావేజు లేఖకుడు డి.అశోక్ లను అవినీతి నిరోధక శాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఫిర్యాదుదారునికి సంబంధించిన 11 ప్లాట్లలో 4 ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి వాటి దస్తావేజులను ఇవ్వడం, మిగిలిన 7 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తి చేసి పత్రాలు అప్పగించేందుకు డబ్బు తీసుకున్నారని ఆరోపణలు వెలువడ్డాయి. ఫిర్యాదుదారు ఇచ్చిన సమాచారంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఉచ్చు పన్ని, లంచం తీసుకుంటున్న సమయంలో ముగ్గురినీ పట్టుకున్నారు. ప్రజలకు అందాల్సిన రిజిస్ట్రేషన్ సేవలను డబ్బు కోసం నిరోధించడం ప్రభుత్వ కార్యాలయాల్లో కొనసాగుతున్న అవినీతి పరిస్థితిని ప్రతిబింబిస్తున్నదని స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లంచం అడిగే ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే అవినీతి నిరోధక శాఖను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. టోల్ ఫ్రీ నెంబర్, వాట్సాప్, సామాజిక మాధ్యమాల ద్వారా ఫిర్యాదులను స్వీకరించనున్నామని, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని శాఖ హామీ ఇచ్చింది. ప్రజలు ధైర్యంగా ముందుకు వస్తేనే ప్రభుత్వ వ్యవస్థల్లోని అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. చిన్న చిన్న లంచం ఘటనలపై కూడా చర్యలు తీసుకోవడం ద్వారా పారదర్శక సేవల అందుబాటు పెరుగుతుందని, ప్రభుత్వ సేవలు మరింత శుభ్రంగా మారతాయని వారు పేర్కొన్నారు.

# పవన్ కల్యాణ్‌ను కేబినెట్ నుంచి తొలగించాలి సీపీఐ నారాయణ



- రెండు రాష్ట్రాల ఐక్యతకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేశారన్న విమర్శ
- 'దిష్టి' వంటి మాటలు చెప్పేవారికి రాజకీయాలో స్థానం లేదు

**అమరావతి, వేద న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదవికి అనర్హుడని, ఆయన్ను తక్షణమే మంత్రివర్గం నుండి తొలగించాలని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ డిమాండ్ చేశారు. ఇటీవల కోనసీమ పర్యటనలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల ప్రజల మధ్య వివాదాస్పద పరిస్థితులు సృష్టించేలా ఉన్నాయని ఆయన విమర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినా, ప్రజల మధ్య సత్సంబంధాలు ఇప్పటికీ ఉన్నాయని నారాయణ పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుమార్తెకు భీమవరంలో వివాహం జరిపించడం, రెండు ప్రాంతాల మధ్య ఉన్న విలువైన బంధానికి నిదర్శనమని ఆయన గుర్తుచేశారు. ఇలాంటి సందర్భంలో పవన్ వ్యాఖ్యలు ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించారు. పవన్ కల్యాణ్ రాజకీయ వైఖరిని నారాయణ ఎద్దేవా చేశారు. రాజకీయాల్లోకి వచ్చినప్పుడు చేగువేరా తన ఆదర్శమని చెప్పిన పవన్, ఇప్పుడు సావర్కర్‌ను ఆధారంగా చేసుకుని 'సనాతన ధర్మం' పేరిట రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయాలను వదిలి ఆధ్యాత్మిక మార్గంలో వెళ్లాలనుకుంటే వెళ్లవచ్చని ఆయన సూచించారు. "దిష్టి తగిలింది" వంటి మాటలు చెప్పేవారికి రాజకీయాల్లో స్థానం ఉండకూడదని, ఇటువంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని అవమానించడం వంటి చర్యలేనని నారాయణ వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్ రాజకీయాలకు తగరని, ఆయనను వెంటనే మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

# రైతన్నా మీ కోసం కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి

- మంత్రి అనిత
- కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబాటు
- సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సాహానికి పిలుపు



**అమరావతి, వేద న్యూస్:**

రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం చేపట్టిన "రైతన్నా మీ కోసం" కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం ఎస్. రాయవరం మండలం గుడివాడ గ్రామంలో రైతులతో ముఖాముఖి జరిపినట్లు మంత్రి అనిత తెలిపారు. గ్రామస్థులతో చర్చిస్తూ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, వ్యవసాయానికి సంబంధించిన వివిధ అంశాలను వివరంగా చర్చించారు. సేంద్రీయ వ్యవసాయం విస్తరణ అవసరం ఉందని, రైతుల ఆదాయాన్ని పెంచుకోవడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. వచ్చే ఏడాదికి కనీసం 50 శాతం సేంద్రీయ వ్యవసాయం పెంచేందుకు రైతులు కృషి చేయాలని కోరారు. సేంద్రీయ విధానంపై అవగాహన పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సహకారం అందిస్తోంది అని, రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అనిత వివరించారు. వ్యవసాయ రంగంలో ఆవిష్కరణలు, సాంకేతికత, పెట్టుబడులను పెంచుకునేందుకు ప్రభుత్వాలు కలిసి ముందుకు వెళ్తున్నాయన్నారు. కార్యక్రమానికి ముందు గుడివాడలోని డ్రాగన్ ఫ్రూట్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించినట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగంలో కొత్త పద్ధతులను అవలంబించడం, పంటల వైవిధ్యాన్ని పెంచడం ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు.

# పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై షర్మిల కఠిన విమర్శ

**అమరావతి, వేద న్యూస్:**




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ప్రతిస్పందన వ్యక్తం చేశారు. కోనసీమలో కొబ్బరి తోటలు ఎండిపోవడానికి "తెలంగాణ నాయకుల దిష్టి" కారణమని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్య బాధాకరమని, ఇది రెండు రాష్ట్రాల ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టే ప్రయత్నమని ఆమె అభిప్రాయపడ్డారు. ఉప ముఖ్యమంత్రిగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదని షర్మిల వ్యాఖ్యానించారు. షర్మిల సోషల్ మీడియా వేదికలో చేసిన వ్యాఖ్యలో, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు అన్నదమ్ముల్లా కలిసి ఉన్నాయని, ప్రాంతీయ విద్వేషాలను మళ్లీ రగిలించే విధంగా మాట్లాడటం హానికరమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు సమాధానాలు చూపాల్సిన బాధ్యత రాష్ట్ర నాయకులపై ఉందని, మూఢనమ్మకాల మీద ఆధారపడి ఆరోపణలు చేయడం తగదని ఆమె అన్నారు. కోనసీమ ప్రాంతంలో చెట్ల మరణానికి కారణాలు ప్రభుత్వం నిర్వహణ వైఫల్యాలేనని షర్మిల ఆరోపించారు. శంకరగుప్తం డ్రెయిన్ వద్ద రక్షణ గట్లు లేకపోవడం, సముద్రం నుంచి పైకి వస్తున్న ఉప్పునీటిని అడ్డుకునే చర్యలు చేపట్టకపోవడంతో లక్షల కొద్దీ చెట్లు నష్టపోయాయని ఆమె పేర్కొన్నారు. దీనిని "దిష్టి" మీద నెట్టడం బాధ్యతారాహిత్యమని ఆమె వ్యాఖ్యానించారు. కోనసీమ కొబ్బరి తోటలను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. ప్రమాదంలో ఉన్న పంటలను రక్షించడానికి రూ.3,500 కోట్ల నిధులు కేటాయించి, వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని ఆమె కోరారు. రైతుల సమస్యలను రాజకీయ వైషమ్యాలుగా ఉపయోగించకుండా, పరిష్కార మార్గాలను ప్రభుత్వం అందించాలని ఆమె స్పష్టం చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్లక్ష్యంపై చర్యలు తప్పవు మంత్రి అనిత

**అమరావతి, వేద న్యూస్:**



ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించాల్సిన ఆరోగ్య కేంద్రాలు నిర్లక్ష్యానికి గురి కావడం అసహనీయమని మంత్రి అనిత వంగలపూడి స్పష్టం చేశారు. పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్యాన్ని కాపాడాల్సిన కేంద్రాలు వివిధ లోపాలతో ఉండటం కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే చర్యగా ఆమె అభివర్ణించారు. తనిఖీ సమయంలో డ్యూటీలో ఉండాల్సిన వైద్యుడు అందుబాటులో లేకపోవడం, సిబ్బంది రిజిస్టర్‌లో పేర్లు, సంతకాలు సరిగా నమోదు చేయకపోవడం ఆమెను ఆగ్రహానికి గురి చేసిన అంశాలుగా నిలిచాయి. ఈ విషయంపై జిల్లావైద్య శాఖ అధికారితో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి స్పష్టం చేశారు.

# రవి తేజ - శివ నిర్వాణ కొత్త సినిమా

**వేద న్యూస్ డెస్క్:**



టాలీవుడ్‌లో విభిన్న కథలను ఎంచుకుని ప్రేక్షకులను ఆకట్టుకునే దర్శకుడు శివ నిర్వాణ, ఈసారి మాస్ మహారాజా రవి తేజతో కలిసి ఓ కొత్త సినిమాను తీసుకువస్తున్నాడు. ఇటీవల విజయ్ దేవరకొండతో చేసిన చిత్రం సంగీతపరంగా విజయాన్ని అందుకున్నప్పటికీ, ఆశించిన స్థాయి బాక్సాఫీస్ ఫలితాన్ని ఇవ్వలేదు. అయితే కథా బలం ఉన్న సినిమాలనే ఎంపిక చేసే దర్శకుడిగా శివ నిర్వాణకు ఉన్న పేరుతో రవితేజ కలయికపై ఇండస్ట్రీలో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం పూర్తిస్థాయి థ్రిల్లర్‌గా రూపొందుతున్నట్టు సమాచారం. కథ మొత్తం తన కూతురిని రక్షించుకునేందుకు అన్ని హద్దులు దాటే ఓ తండ్రి చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. ఇందులో రవితేజ భావోద్వేగానికి, యాక్షన్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఉన్న పాత్రలో కనిపించనున్నాడని సినీ వర్గాల మాట. సాధారణంగా యాక్షన్, కామెడీ, మాస్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉండే చిత్రాల్లోనే రవితేజ నటించినప్పటికీ, ఈసారి మాత్రం పూర్తి భిన్నమైన అవతారాన్ని చూపబోతున్నాడని లోతట్టు సమాచారం చెబుతోంది. ఈ చిత్రానికి "ఇరుముడి" అనే పేరును పరిశీలిస్తున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. కథ నేపథ్యంలో ఈ టైటిల్ సరిపోతుందా అన్న అంశంపై యూనిట్ సీరియస్‌గా చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఈ చిత్రంలో కథానాయికగా ప్రియా భవానీ శంకర్‌ను ఖరారు చేసినట్టు సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్టుకు "కాంతార" ఖ్యాతి అజనీశ్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ఆయన బాణీలు, నేపథ్య సంగీతం సినిమాకు పెద్ద హైలైట్ అవుతాయని యూనిట్ అనుకుంటోంది. ఇప్పటికే రవితేజ – మైత్రీ మూవీ మేకర్స్ కాంబినేషన్‌లో వచ్చిన "అమర్ అక్బర్ ఆంటోనీ" చిత్రం మంచి గుర్తింపు సాధించింది. ఇప్పుడు అదే బ్యానర్‌లో శివ నిర్వాణతో కలిసి రవితేజ చేస్తున్న ఈ చిత్రం పరిశ్రమ దృష్టిని ఆకర్షిస్తోంది. రవితేజ నటనలోని తీవ్రత, తండ్రి పాత్రలలో ఉండే పౌరుషం, భావోద్వేగం కలిపి ఈ పాత్రను ప్రత్యేకంగా తీర్చిదిద్దనున్నట్టు టాక్. 2026లో విడుదల కానున్న ఈ చిత్రం రవి తేజ కెరీర్‌లో కీలకమైన మలుపు కావొచ్చని అభిమానులు భావిస్తున్నారు.

# ఏఐ దుర్వినియోగంపై రష్మిక మందన్నా ఫైర్

**వేద న్యూస్ డెస్క్:**



క్రమంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం ఇప్పుడు సరికొత్త దుర్వినియోగాలకు దారి తీస్తోంది. ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన కంటెంట్‌ను సృష్టించే వారిపై సినీ నటి రష్మిక మందన్నా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. టెక్నాలజీని సమాజ హితం కోసం వినియోగించాల్సిన సమయంలో, దానిని అతి నీచమైన పద్ధతుల్లో వాడుతున్నవారిని ఆమె కఠినంగా విమర్శించారు. ఎక్స్ వేదికగా తన భావాలను వ్యక్తం చేసిన రష్మిక%ఔ% "నిజాన్ని కూడా నకిలీగా మార్చగలిగే టెక్నాలజీ ఉన్న ఈ కాలంలో మనిషి వివేకమే అతని అసలైన రక్షణ. ఏఐ అభివృద్ధి కోసం అద్భుతమైన సాధనం. కానీ మహిళలను లక్ష్యంగా చేసుకుని అసభ్యతను తయారుచేయడం అంటే అది టెక్నాలజీ దుర్వినియోగం మాత్రమే కాదు లోతైన నైతిక పతనం కూడా" అని పేర్కొన్నారు. ఇప్పుడు ఇంటర్నెట్ నిజానికి అద్దం కాకుండా ఏదైనా సృష్టించగలిగే కాన్వాస్‌గా మారిందని ఆమె స్పష్టం చేశారు. సమాజం ఇలాంటి దుర్వినియోగాన్ని అధిగమించి, గౌరవం – ప్రగతికి దోహదపడే విధంగా టెక్నాలజీని వినియోగించాల్సిన అవసరాన్ని రష్మిక నొక్కిచెప్పారు. "బాధ్యతగా ఉండడం నేర్చుకోవాలి. మనుషులుగా ప్రవర్తించని వారికి కఠినమైన, క్షమించరాని శిక్ష తప్పదు" అంటూ తీవ్ర హెచ్చరిక కూడా జారీ చేశారు. ఇటీవల కాలంలో డీప్‌ఫేక్స్ కారణంగా పలువురు ప్రముఖులు, రాజకీయ నేతలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రష్మిక చేసిన వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# అఖండ 2లో బోయపాటి శీను కుమారుడు పాత్రపై పూర్తి క్లారిటీ!



**వేద న్యూస్ డెస్క్:**

అఖండ – బాలకృష్ణ కాంబినేషన్ అంటే టాలీవుడ్‌లో ప్రత్యేక క్రేజ్. అదే అఖండ విజయాన్ని మరింత పెంచుతూ ఇప్పుడు సీక్వెల్‌గా వస్తున్న 'అఖండ 2' కోసం దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రం ప్రచార కార్యక్రమాలతో ఇప్పటికే సందడి చేస్తోంది. బోయపాటి శ్రీను – బాలకృష్ణ మాస్ కాంబో మరోసారి ఏ స్థాయిలో పేలుడు చూపిస్తుందో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో అఖండ 2లో బోయపాటి శ్రీను చిన్న కుమారుడు వర్షిత్ కనిపించనున్నాడన్న సమాచారం పెద్ద చర్చకే దారితీసింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో వర్షిత్ కూడా తానే సినిమాలో నటిస్తున్నానని చెప్పినా ఏ పాత్రలో నటించాడో వెల్లడించలేదు. అయితే దీనిపై దర్శకుడు బోయపాటి శీను స్వయంగా క్లారిటీ ఇచ్చాడు. ట్రైలర్‌ను గమనిస్తే కనిపించే భక్త ప్రహ్లాదుడి గెటప్ ఉన్న చిన్నారి వర్షిత్‌నేనని, అఖండ 2లో భక్త ప్రహ్లాదుడి పాత్రలో అతడు నటించాడని బోయపాటి తెలిపారు. అయితే ఈ పాత్ర కథకు ఎలా లింక్ అవుతుందన్నది మాత్రం గట్టిగా సస్పెన్స్‌గా ఉంచారు. అఖండ విశ్వంలో భక్త ప్రహ్లాదుడి పాత్ర చూపించడమే మరింత భారీ కాన్వాస్‌ను సూచిస్తోందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో ఆదిపినిశెట్టి ప్రధాన ప్రతినాయకుడిగా నటించగా, హర్షాలి మల్హోత్రా, పూర్ణ, కబీర్ దుహాన్ సింగ్‌లు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ దేశవ్యాప్తంగా మిలియన్ల వ్యూస్‌ను రాబట్టి, సీక్వెల్‌పై అంచనాలను ఆకాశమే హద్దుగా పెంచింది. ఫస్ట్ పార్ట్ కంటే ఘనంగా, మరింత భావోద్వేగాలు – మాస్ ఎలిమెంట్లతో కథను రాసినట్టు బోయపాటి బృం దం చెబుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్న 'అఖండ 2' బాలకృష్ణ అభిమానులకు మాత్రమే కాదు, పాన్ ఇండియా ప్రేక్షకులకూ ఒక పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా నిలవబోతోందని టా

# దిల్‌రాజు బాలీవుడ్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చిన నిర్మాణ సంస్థ

**వేద న్యూస్ డెస్క్:**



టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్‌రాజు బాలీవుడ్‌లో వరుస భారీ సినిమాలు నిర్మించబోతున్నారన్న ప్రచారంపై చివరకు అధికారిక సమాధానం వచ్చింది. సోషల్ మీడియాలో గత కొన్ని రోజులుగా దిల్ రాజు ఆరు హిందీ సినిమాలకు సైన్ చేశారన్న వార్తలు పెద్ద ఎత్తున చక్కర్లు కొట్టాయి. ఈ నేపథ్యంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ స్పష్టతనిచ్చింది. సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారంవారి నిర్మాణంలో ప్రస్తుతం బాలీవుడ్‌లో ఒక్క చిత్రమే జరుగుతోంది. ప్రముఖ నటుడు అక్షయ్‌కుమార్ ప్రధాన పాత్రలో అనీస్ బాజ్మీ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రానికి సంబంధించిన ముందస్తు కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపింది. సోషల్‌మీడియాలో వినిపిస్తున్న మిగతా వార్తలన్నీ అబద్ధాలేనని, సంస్థ చేపట్టిన ప్రాజెక్టులకు బాలీవుడ్‌తో సంబంధం ఉన్నట్టుగా ప్రచారం చేయడం పూర్తిగా అసత్యమని స్పష్టం చేసింది. దిల్‌రాజు నిర్మించిన విజయవంతమైన కథలను హిందీలో తిరిగి రూపొందించే ఆలోచనలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం అధికారికంగా ఒకే ప్రాజెక్టు ముందుకు సాగుతోందని తెలిపింది. అక్షయ్‌కుమార్ నటించే హిందీ చిత్రం గురించిన పూర్తి వివరాలను త్వరలో ప్రకటించనున్నట్లు సంస్థ పేర్కొంది. ఇంతలో ప్రచారం జరుగుతున్న అనవసర రూమర్లను నమ్మవద్దని, నిజానిజాలు తెలిసీ తెలియక ప్రచారం చేయడం మంచిది కాదని స్పష్టంగా చెప్పింది. టాలీవుడ్‌లో వరుస విజయాలతో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న దిల్‌రాజు, ఇప్పుడు బాలీవుడ్‌లో కూడా అదే స్థాయి ప్రతిష్ఠ సాధించబోతున్నారన్న ఆసక్తి సినీ వర్గాల్లో కనిపిస్తున్నా, సంస్థ ఇచ్చిన స్పష్టతతో ప్రస్తుతం ఒక్క సినిమా మాత్రమే జరుగుతోందన్న విషయం ఖరారైంది.

# రెండో వన్డేలో దక్షిణాఫ్రికా ఘన విజయం

**వేద న్యూస్ డెస్క్:**



రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డేలో దక్షిణాఫ్రికా విజృంభించి భారత్‌ను 4 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. 359 పరుగుల భారీ లక్ష్యాన్ని సఫారీలు చేసేయడం మ్యాచ్‌కు అసలైన క్లైమాక్స్‌గా మారింది. ఒక దశలో దక్షిణాఫ్రికా పరిస్థితి క్లిష్టంగా కనిపించినా%ఔ% మధ్యలో కీలక భాగస్వామ్యాలు, ఆత్మవిశ్వాసంతో ఆడిన షాట్లు జట్టు విజయానికి బలమైన పునాది అయ్యాయి. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ 1%-%1తో సమమై, చివరి మ్యాచ్ డిసెంబర్ 6న వైజాగ్‌లో జరగడం సస్పెన్స్‌ను మరింత పెంచింది. భారీ లక్ష్య ఛేదనలో సఫారీ జట్టు బ్యాటర్లు విపరీతమైన



ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ముఖ్యంగా మధ్య క్రమంలో మార్క్రమ్ అద్భుతమైన శతకం జట్టుకు ఊపిరి పోసింది. 110 పరుగులతో అతడు బరిలో నిలిచిన తీరు, ఒత్తిడిని నవ్వుకుంటూ మ్యాచ్‌ను తమ వైపు తిప్పుకున్న తీరు విశేషం. చివరి వరకు రోడుమోపిన స్టైలే అతడిని టాప్‌స్కోరర్‌గా నిలబెట్టింది. ఇదికావొద్దు భారత్ బౌలింగ్‌లో అనేక మార్పులు చేసినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదు. ప్రారంభ వికెట్లు త్వరగా పడతాయనే అంచనాలు చెదిరిపోయాయి. స్పిన్నర్లు, పేసర్లు మార్మోగినా సఫారీ బ్యాటర్లు షాట్లు ఆపలేదు. ఇండియా జట్టులో అర్ష్‌దీప్, ప్రశాంత్, చెర్రు తలో 2 వికెట్లు తీసుకున్నా భారీ స్కోరు ముందు ఆ కృషి ఎంతో ప్రభావవంతంగా నిలువలేదు. సఫారీలు ప్రతి ఓవర్‌లో పరుగుల ప్రవాహాన్ని కొనసాగిస్తూ భారత అటాక్‌పై ఒత్తిడి పెంచారు. భారత్ బ్యాటింగ్‌తో మొదలైన ఈ మ్యాచ్ చివరికి బౌలింగ్‌లో విఫలమై చేదు అనుభవం మిగిల్చింది. 358 పరుగులు బోర్డుపై ఉంచినా సఫారీలు చూపిన పట్టుదల ఆ భారీ స్కోరు కూడా చిన్నదే అన్నట్టుగా కనిపించింది. సిరీస్ డిసైడర్ మ్యాచ్ వైజాగ్‌లో జరగనుండడంతో అభిమానుల్లో ఉత్కంఠ పెరిగింది. డిసెంబర్ 6న జరిగే ఆ మ్యాచ్ ఉత్కంఠభరితంగా ఉండటం ఖాయం. భారత్ మూడో వన్డేకి మార్పులతో దిగుతుందా? బౌలింగ్‌లో దౌర్బల్యాన్ని సరి చేసుకుంటుందా? అనే ప్రశ్నలపై ప్రస్తుతం భారీ చర్చ సాగుతోంది. తుది మాట ఏంటంటే%ఔ% రాయ్‌పూర్ మ్యాచ్ సఫారీ విజృంభణకు, భారత బౌలర్ల వైఫల్యానికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది. సిరీస్ ఫలితం మూడో మ్యాచ్‌పై ఆధారపడి ఉండటంతో క్రికెట్ అభిమానుల దృష్టి పూర్తిగా వైజాగ్‌పైనే నిలిచింది.

## వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ కోసం

# టీమిండియా కొత్త జెర్సీ ఆవిష్కరణ

**వేద న్యూస్ డెస్క్:**



వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్ వేళ భారత జట్టు ధరించబోయే కొత్త జెర్సీని బీసీసీఐ అధికారికంగా ఆవిష్కరించింది. దక్షిణాఫ్రికా – భారత్ వన్డే పోరులో తొలి ఇన్నింగ్స్ ముగిసిన వెంటనే రాయ్‌పూర్ వేదికగా ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. భారత జట్టు మాజీ నాయకుడు, ప్రపంచకప్ ప్రచారకర్త రోహిత్ శర్మ స్వయంగా వేదికపైకి వచ్చి కొత్త జెర్సీని ఆవిష్కరించడంతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమానికి యువ క్రికెటర్ తిలక్ వర్మతో పాటు బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా, సంయుక్త కార్యదర్శి ప్రభతేజ్ సింగ్ భాటియా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా హాజరయ్యారు. రాయ్‌పూర్‌కు చెందిన వంద మందికి పైగా విద్యార్థులను ప్రత్యేకంగా ఆహ్వానించి, వారికి ప్రపంచకప్ జెర్సీ రూపకల్పనను సమీపంగా చూసే అవకాశం కల్పించారు. ప్రపంచకప్ కోసం ప్రత్యేకంగా తీర్చిదిద్దిన నూతన జెర్సీ ఆకారాన్ని జీవంతమైన ఆకృతితో ప్రదర్శించారు. ఈ సందర్భంగా రోహిత్ శర్మ మాట్లాడుతూ "మన దేశం కోసం ప్రపంచకప్ ఆడటం ఎప్పుడూ గౌరవమే. 2007లో తొలి విజయం సాధించిన తర్వాత మళ్లీ కప్ అందుకోవడానికి పందొమ్మిదేళ్లకు పైగా నిరీక్షించాం. ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా చివరకు ప్రపంచకప్‌ను గెలవడం గొప్ప అనుభూతి. ఇప్పుడు ప్రపంచకప్ మన దేశంలో జరగడం మరింత ఉత్తేజకరం. జట్టు విజయం సాధించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తుందని నమ్మకం. అభిమానుల ఆశీస్సులు ఎల్లప్పుడూ భారత జట్టుతో ఉంటాయి" అని భావోద్వేగంగా చెప్పాడు. కొత్త జెర్సీ రూపకల్పనలో భారత జెండా మూడు రంగులను ప్రతిబింబించేలా తీర్చిదిద్దారు. మొత్తం జెర్సీ ముదురు నీలిరంగులో మెరిసిపోగా, రెండు వైపులా కాషాయ గీతలు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. . ఈసారి ఇరవై జట్లు ప్రపంచకప్‌లో తలపడుతున్నాయి. ముంబయిలో వాంఖడే వేదికగా అమెరికాతో భారత్ తన తొలి పోరును ఆడనుంది. మార్చి 8న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో తుది పోరు జరగనుంది. అయితే పాకిస్తాన్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే చివరి పోరును కొలంబోలో నిర్వహిస్తారని ఐసీసీ స్పష్టం చేసింది. ఇరవై జట్లను నాలుగు గుంపులుగా విభజించారు. ఒక్కో గుంపులో ఐదు జట్లు ఉంటాయి. లీగ్ దశలో ప్రతి జట్టు ఒకదానితో ఒకటి ఒక్కసారిగా తలపడనుంది. భారత్‌లో ముంబయి, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్ నగరాలు పోరులకు ఆతిథ్యం ఇస్తుండగా, శ్రీలంకలో కొలంబో, పల్లెకెలే వేదికలుగా ఎంపికయ్యాయి.

# చదరంగంలో సంచలనం సృష్టించిన మూడేళ్ల కుర్రాడు

**వేద న్యూస్ డెస్క్:**



మధ్యప్రదేశ్‌లోని ఒక కుటుంబం తమ చిన్నారి ఫోన్‌కు అతుక్కుపోయిన తీరు చూసి తీవ్రంగా ఆందోళన చెందింది. మూడేండ్ల వయసున్న తమ కుమారుడి చేత మొబైల్‌ను దూరం చేయాలంటే, అతని దృష్టిని మరొక దానిపై నిలిపేలా కొత్త ఆటలను నేర్పించాలని తల్లిదండ్రులు నిర్ణయించుకున్నారు. ప్రారంభంలో సాధారణ ఆటలతో మొదలుపెట్టినా, చివరకు చిన్నారి చెస్‌పై చూపిన మెలకువ వారిని ఆశ్చర్యపరిచింది. ఇంట్లోనే కొంతకాలం చెస్ ఆటను నేర్పిన తరువాత, అతని ప్రగతి గుర్తించిన తల్లిదండ్రులు స్థానిక కోచింగ్ సెంటర్‌లో చేర్పించారు. అక్కడ అతడు చూపిన ప్రతిభ మాత్రం అందరినీ విస్మయానికి గురిచేసింది.చాలా తక్కువ సమయంలోనే టాక్టిక్స్, ప్యాటర్న్స్, ప్లానింగ్‌లపై అసాధారణమైన పట్టు సాధించిన ఈ బాలుడు ఇప్పుడు ప్రపంచ రికార్డు స్థాయికి చేరుకున్నాడు. సర్వజ్ఞసింగ్ కుశ్వాహా అనే ఈ చిన్నారి, చెస్ ప్రపంచంలో అరుదైన ఘనత సాధించాడు. కేవలం 3 సంవత్సరాలు 7 నెలలు 20 రోజులు వయసులోనే ఫిడే ర్యాపిడ్ రేటింగ్ 1572 నమోదు చేసి ప్రపంచంలోనే అతి చిన్న వయసులో అధికారిక రేటింగ్ సాధించిన ఆటగాడిగా నిలిచాడు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073